


పివి జయంతి సందర్భంగా
సిఎం తదితరుల నివాళి

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -104 ఆదివారం 29 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..




- **శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!**
- **అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా**
- **శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ**
- **భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని**
- **అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా**

**జూన్28(జర్నలిస్ట్ వార్త)**
భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారుమిగతాది 2లో...

# కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

## పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**2029లో నియోజకవర్గాల పునర్విభజన**

**జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే**

**పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది**



హైదరాబాద్,,**జూన్28(జర్నలిస్ట్ వార్త)**
2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్–గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. మిగతాది 2లో...




## ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే

2లో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చంద్రబాబు సమీక్ష

ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు

హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

- అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్,జూన్28(జర్నలిస్ట్ వార్త)** పసుపు బోర్డు సాధించడం, ఇక్కడే బోర్టు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోను న్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో




## 'రా' కొత్త చీఫ్ గా పరాగ్‌జైన్

2లో

ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు

రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్

ఇంటెలిజెన్స్ వర్గాల్లో 'సూపర్ స్లూత్'గా గుర్తింపు

ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన వైనం

జైన్ 1989 పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి

## బీజేపి అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు

రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు

నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్ -జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం







## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

**ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు**

**జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్**

గద్వాల,**జూన్28(జర్నలిస్ట్ వార్త)** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిగతాది 2లో...

## టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ దాడి

**కేటీఆర్‌పై ప్రసారమైన కథనానికి నిరసన**

**ఫర్నిచర్, కార్లపై రాళ్లు, ఓ ఉద్యోగికి గాయాలు**




**హైదరాబాద్, జూన్28(జర్నలిస్ట్ వార్త)**
హైదరాబాద్, ఫిలింనగర్‌లో ఉన్న మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్‌వీ కార్యకర్తలు శనివారం దాడి చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై ప్రసారం చేసిన కథనానికి నిరసనగా రాళ్లు, కర్రలతో దాడి చేశారు. సుమారు 20 మంది కార్యకర్తలు కార్యాలయంలోని సామగ్రి, బయట ఉన్న కార్లు ధ్వంసం చేశారు. మిగతాది 2లో...

# ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి, జూన్28(జర్నలిస్ట్ వార్త)**
ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి**
రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం**
"బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**
కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**
రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**
ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**
మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజి తరువాయి)
దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజి తరువాయి)

వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్గ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

----

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి)
నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించు కున్నామని అన్నారు. 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..

(మొదటి పేజి తరువాయి)
.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు.అమెరికాకు చెందిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

# బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

**హైదరాబాద్,జూన్28(జర్నలిస్ట్ వార్త)**
తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జులై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులగా ఉన్నారు.

# 'రా' కొత్త చీఫ్ గా పరాగ్‌జైన్

**జూన్28(జర్నలిస్ట్ వార్త)**
భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. జూలై 1 నుంచి పరాగ్ జైన్ రెండేళ్ల పాటు ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు.1989 బ్యాచ్‌కు చెందిన పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్, గతంలో పంజాబ్ డీజీపీగా కూడా సేవలు అందించారు. 2021 జనవరి 1న ఆయన డీజీపీ హోదా పొందారు. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ జూన్ 2న ఆమోదముద్ర వేసింది.
గూఢచార వర్గాల్లో పరాగ్ జైన్‌కు 'సూపర్ స్లూత్' అనే పేరుంది. మానవ మేధస్సు (హ్యూమింట్), సాంకేతిక మేధస్సును (టెక్ఇంట్) సమర్థవంతంగా మిళితం చేసి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో ఆయన దిట్ట అని అధికారులు చెబుతుంటారు. ఈ నైపుణ్యమే అత్యున్నత స్థాయి ఆపరేషన్లకు కీలకంగా నిలుస్తుందని వారు వివరిస్తున్నారు.ఇటీవల పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసేందుకు ఆయన బృందం అందించిన ఇంటెలిజెన్స్ సమాచారం భారత బలగాలకు ఎంతగానో ఉపయోగపడింది.వీటితో పాటు, జమ్మూ కాశ్మీర్‌లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కూడా పరాగ్ జైన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంలో దోహదపడింది. గతంలో ఆయన కెనడా, శ్రీలంక వంటి దేశాల్లోనూ భారత ప్రతినిధిగా దౌత్యపరమైన సేవలు అందించారు.

# టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ దాడి

(మొదటి పేజి తరువాయి)
దాడిలో ఓ ఉద్యోగికి గాయాలయ్యాయి. దాడి సంగతి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు ఆ కార్యాలయాన్ని సందర్శించి దాడిని ఖండించారు.
మహాటీవీ ఫిర్యాదు మేరకు బీఆర్ఎసవీ నేత గెల్లు శ్రీనివాస్‌తోపాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, కేసీఆర్‌పై తప్పుడు వార్తలు ప్రసారం చేశారని పేర్కొంటూ మహా టీవీకి బీఆర్ఎస్ లీగల్ నోటీసులు పంపింది. మహాటీవీ విధానం మార్చుకోకపోతే పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

# పివి జయంతి సందర్బంగా సిఎం తదితరుల నివాళి




**హైదరాబాద్,జూన్28(జర్నలిస్ట్ వార్త)** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు.పీవీ నరసింహా రావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహు భాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపిం చడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 29 జూన్ 2025

# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దేలు నిర్మించి జెండాలు ఎగరవేయాలి

### -ఎంఆర్పిఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ




**వరంగల్/జూన్28(జర్నలిస్ట్ వార్త):** గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దేలు నిర్మించి జెండాలు ఎగరవేయాలని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ అన్నారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండా నిర్మాణ గద్దె కోసం ముగ్గు పోయాగా ముఖ్య అతిథులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దె లు నిర్మించి జెండాలు ఎగరవేయాలన్నారు. జూలై 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ ఎన్ఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బొట్ల కనకరాజు మాదిగ బొట్ల వెంకన్న మాదిగ బొట్ల మధుమాదిగ కొడారి రాజు మాదిగ బర్ల రాజశేఖర్ మాదిగ ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# వేల్పుల కుమారస్వామి ని పరామర్శించిన వివిధ ప్రజా సంఘాల నాయకులు

**సంగ్యం/జూన్28(జర్నలిస్ట్ వార్త):** పీఎం శ్రీ పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కుమారుడు వేల్పుల లోకేష్ పాల్ అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 23 జూన్ సోమవారం రోజు సాయంత్రం మరణించడం జరిగింది. శనివారం జ్ఞాపకార్థ కూడిక ఏర్పాటు చేయగా కుమారస్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి




మనోధైర్యాన్ని కల్పించి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు రాష్ట్ర ఏఐపిసి మెంబర్, టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీ పోశాల నవీన్ గౌడ్, ఎస్సీ ఎస్టీ యాక్ట్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాంకాళి యాదగిరి , యూత్ ఉత్తమ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, కొత్తపల్లి ఉపేందర్, ముజ్జిగా అనిల్ రావ్, అశోక్, మాదాసి కృష్ణ, ఉమ బిందు,రాణి, బండారి రాజు, పెయింటర్ కుమార్, తాటికాయల రాజు,ఐలపాక స్వప్న శ్రీవిద్య, రాజు, చిన్న పెల్లి రాజు, బంధుమిత్రులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎంసీపీఐయు పార్టీ మండల కన్వీనర్ ఎండి ఇస్మాయిల్

**పర్వతగిరి/జూన్28(జర్నలిస్ట్ వార్త):ఁ** పర్వతగిరి మండల స్థానిక తాసిల్దార్ కి 9 డిమాండ్లతో కూడిన ప్రజా సమస్యలకు సంబంధించిన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు



ఎన్నికలు వచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు అకౌంట్లో జమ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టించాలని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యా వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా ప్రజా సమస్యలపై ఎం సి పి ఐ యు పార్టీ సమస్యలను జోడించుకొని ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా ప్రభుత్వ అధికారులచే ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఎన్నికల్లో వచ్చిన హామీ అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి ప్రజా ఆందోళన చేపడుతాం. ఈ ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా అశోక్, గోనె రామచందర్, రాగి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**పర్వతగిరి/జూన్28(జర్నలిస్ట్ వార్త)** :పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు శనివారం పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. గత విద్యా సంవత్సరం ఇద్దరు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ విద్యా



సంవత్సరం 11 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రమీల యం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు అభినందించారు. ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల నమోదు పెరిగినందున మరొక ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా పాఠశాలకు సర్దుబాటు చేసినట్టుగా విద్యాశాఖ అధికారి లింగారెడ్డి తెలిపారు.

# నర్సంపేట కాంగ్రెస్ మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సునీత నియామకం

**నర్సంపేట/జూన్28(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సంపేట పట్టణానికి చెందిన గనిగంటి సునీతను నియమించినట్లు జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మహిళా విభాగంలో గత కొన్నేళ్లుగా గునిగంటి సునీత యాక్టివ్ పర్సన్ గా పనిచేస్తుండడంతో రాష్ట్ర నాయకత్వానికి సిఫారసు చేయడంతో వారి అప్రూవల్ మేరకు నియామక పత్రాన్ని



అందిస్తున్నట్లు పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి సమక్షంలో సునీతకు నియామక పత్రాన్ని అందించినట్లు పార్వతమ్మ వివరించారు. ఈ సందర్భంగా గునిగంటి సునీత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సునీత పేర్కొన్నారు

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

### -సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో/జూన్28(జర్నలిస్ట్ వార్త):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీచేశారు. మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక



ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలి

### - జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్

**భూపాలపల్లి/జూన్28(జర్నలిస్ట్ వార్త):** పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలనీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్ బి డబ్లు వారెంట్లు, ఎస్సి,ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని,





గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల పనితీరు ను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ,సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నిత్యం వాహన తనిఖీలు చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రౌడి షిటర్స్ పై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**-భూపాలపల్లి/జూన్28(జర్నలిస్ట్ వార్త):** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి





చేయాలన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయ

**నర్సంపేట జూన్ 28( జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు.

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో , పిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా నర్సంపేట మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై




సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ డా మోహనదాస్ ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిఎమ్మి నర్సంపేట లో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డా లక్ష్మీనారాయణ, డా శ్రీదేవి , పలు విభాగాల అదిపథులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పీహెచ్డి సూపర్వైజర్ గా ప్రొఫెసర్ మల్లం నవీన్ ఎంపిక

**నర్సంపేట/జూన్28(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ప్రొఫెసర్ మల్లం నవీన్ కి కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగం లో పీహెచ్డీ గైడ్ షిప్ ను అందించింది. వీరు ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సభ్యులుగా కొనసాగుతున్నారు. కాకతీయ యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డి , రిజిస్ట్రార్, ఆర్ట్స్ డీన్ వీరిని ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వంనుండి స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డును, ఏల్టాయి నుండి నేషనల్ లెవెల్ బెస్ట్ టీచర్ అప్రిసియేషన్ అందుకుని, వివిధ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ సెమినార్లలో దాదాపు 59 పరిశోధన పత్రాలను, వివిధ జర్నల్ మరియు పుస్తకాలలో



దాదాపు 30 వ్యాసాలను ఇప్పటివరకు సంపర్పించారు. ఈ సందర్భంగా జరిపిన సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు ప్రొఫెసర్ మల్లం నవీన్ ని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా పరిశోధనలు చేసే విద్యార్థులకు మెంటారుగా ,సూపర్వైజర్ గా తన యొక్క విద్యార్థులు పరిశోధన గ్రంథం సమర్పించడంలో తగు సలహాలు సూచనలు ఇస్తూ పరిశోధక విద్యార్థుల యొక్క అత్యున్నత డిగ్రీ( పీహెచ్డీ పట్టా) పొందడంలో పారదర్శకంగా, నిజాయితీగా నాణ్యమైన పరిశోధనలు రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డి కి, రిజిస్టర్, ఆర్ట్స్ డీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉన్నత గౌరవం దక్కడంతో కళాశాల యొక్క కీర్తి మరో మైలురాయి దాటినట్టు అధ్యాపక మిత్రులు సిబ్బంది, విద్యార్థులు సంతోషాన్ని ప్రకటించారు.

# బాధిత కుటుంబానికి పరుపాటి నిత్యావసరాలు అందజేత



**రాయపర్తి/జూన్ 28(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన శశిరేఖ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మృతురాలి కుటుంబాన్ని పరుపాటి శ్రీనివాస్ పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,గుడ్ల గురునాథం, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని కిషోర్, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**రాయపర్తి/జూన్ 28(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సిద్ధం కావాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని శివరామాపురం,రాగన్న గూడెం,తిర్మలాయపల్లి గ్రామాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, అలకుంట రాజేందర్, నాగపూరి సోమయ్య మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్,చెడుపాక యాకయ్య, పసునూరి యకూబ్ రెడ్డి, తాళ్లపెల్లి మల్లేష్, చెడుపాక రవి, చెడుపాక ఉప్పలయ్య, గారే ప్రశాంత్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎర్రబెల్లి





**రాయపర్తి/జూన్28(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రం అంబేద్కర్ కాలనీకి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఐత రాజు సోదరుడు ఐత చేరాలు కూతురు ఎమస్తా నూతన పుష్పలంకరణ కార్యక్రమం లో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,తాల్లపల్లి సంతోష్ గౌడ్, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,ప్రధాన కార్యదర్శి చందు రాము,చిన్నాల ఉప్పలయ్య,గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని కిషోర్, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి

## - జిల్లా మెజిస్ట్రేట్ హరిక.



**రాయపర్తి/జూన్28(జర్నలిస్ట్ వార్త):**రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని జిల్లా రెండవ శ్రేణి న్యాయమూర్తి హరిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో రైతులకు,విత్తన డీలర్లకు విత్తన ఎంపిక, కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ హరిక మాట్లాడుతూ రైతులు నేలకు అనువైన విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు.సీడ్, ఫర్టిలైజర్ షాప్లలో నాణ్యత లేని, కల్తీ విత్తనాలు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులు అధిక యూరియా వాడకం వల్ల చీడపిడలు పెరిగి రైతులకు ఎక్కువ ఖర్చు వస్తుందని,అందువల్ల యూరియా వాడకాన్ని తగ్గించాలని అన్నారు.వరి కంటే ముందు పచ్చి రొట్టె పైరు తప్పనిసరిగా వేసుకోవాలి.రకాల ఎంపిక కన్నా కూడా పంటల యాజమాన్యం చాలా ముఖ్యమని,రైతులు పంట మార్పిడి దిశగా ఆలోచించాలని కోరారు.పంట మార్పిడి పద్ధతితో అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు.రైతులు నాణ్యమైన విత్తనాలను రైతులు ఎన్నుకోవాలని అన్నారు.రైతులు లూసు,తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయరాదని,తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైసర్ రజినీ,తహసిల్దార్ శ్రీనివాస్, వర్ధన్నపేట సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐ రాజేందర్,మండల వ్యవసాయ అధికారి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ రామ్మోహన్ రావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం కావాలి

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట/జూన్28(జర్నలిస్ట్ వార్త):**

దొడ్డ రామ్మోహన్ రావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం కావాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నిర్వహించిన దాత ,పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాపసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తను పుట్టి పెరిగిన గ్రామ,ప్రాంతా ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొనవడమే కాకుండా. ఆధ్యాత్మిక, భక్తీ భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం,శ్రీ రామ లింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపో యారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారన్నారని. అంతేకాకుండా లింగగిరి గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా దత్తాత తీసుకొని అభివృద్ధి చేశారని ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారూ,కరోనాతో చనిపోయిన పేద కుటుంబ లను ఆదుకున్నారన్నారు. దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో: మండల పార్టీ ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మ పర్సన్ ,మాజీ జడ్పీటీసీ,కౌన్సిలర్ మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు, సొసైటీ డైరెక్టర్ లు,వివిధ గ్రామాల ప్రజలు,అన్ని సంఘాల మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ధర్మసాగర్/జూన్28(జర్నలిస్ట్ వార్త)**

హంటర్ రోడ్ లోని ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, కరుణపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా శనివారం తనిఖీ చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత ను పరిశీలించారు. పాఠశాలలోని సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

. క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పడమే కాకుండా వారిని పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు చలించిపోయారు. వెంటనే అక్కడి నుంచి గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫర్నిచర్ లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చుంటున్నారని, హాట్ వాటర్ సౌకర్యం కల్పించాలని జులై నెల పూర్తి కల్లా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని గురుకుల సెక్రెటరీని ఎమ్మెల్యే కోరారు. హనుమకొండలోని హంటర్ రోడ్ లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను త్వరలోనే అన్ని సౌకర్యాలు ఉన్న కొత్త భవనానికి తరలించేందుకు కృషి చేస్తామన్నారు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలని, సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అక్కడి నుండి నేరుగా కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లను పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి





తెలుసుకున్నారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు.

# రామాలయానికి నక్షత్ర హారతి అందజేత





**గణపురం/జూన్28(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. గణపురం మండల కేంద్రంలోని గాంధీనగర్ వాస్తవ్యులు ఎలిగేటి సంధ్యారాణి మురళి ఆర్టిసి డ్రైవర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించి పూజ అనంతరం ఆలయానికి 5,000 రూపాయలతో నక్షత్ర హారతిని ఇతర పూజ సామాగ్రిని ఆలయానికి అందజేశారు పూజ అనంతరం ఆలయ అర్చకులు మురళి సంధ్యారాణి దంపతులకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ బండారు శంకర్ బటిక స్వామి మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్య దయ్యాల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి తదితర సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి యోధుడు కామ్రేడ్ ఉదయ్

## -ఎమ్మెల్యేలు జీఎస్సార్, రేవూరి



**భూపాలపల్లి/టేకుమట్ల/జూన్28(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి యోధుడు కామ్రేడ్ ఉదయ్ అని ఎమ్మెల్యేలు జీఎస్సార్, రేవూరి అన్నారు. శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో సంస్మరణ సభలో భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. గాజర్ల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేలిద్దరూ పరామర్శ తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్లో మృతి చెందారు. కాగా, ఈరోజు వెలిశాలలో జరుగుతున్న సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో గాజర్ల అభిమానులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నేతలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

# ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి



**సత్తుపల్లి/జూన్28(జర్నలిస్ట్ వార్త):**సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృశ్య ప్రజారోగ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి ఆదేశించారు. శనివారం సత్తుపల్లిలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల భవనాన్ని పరిశీలించి ప్రభుత్వాసుపత్రిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పారిశుద్ధ్యపై దృష్టి పెట్టాలని, అదేవిధంగా డెంగ్యూ ఇతర జ్వర లక్షణాలు ఉంటే వెంటనే టెస్టులు చేసి సరైన వైద్యం అందించాలని తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు సేవా కేంద్రం, కొత్తూరులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు.

# దాహార్తి తీర్చిన పేద చిన్నారులకు సత్కారం






నిమ్మరసంతో వేసవి దాహార్తిని తీరుస్తున్న చిన్నారులు ( దాచిన చిత్రం)

**సత్తుపల్లి/జూన్28(జర్నలిస్ట్ వార్త):** తమ పాకెట్ మనీ తో వేసవి దాహార్తిని తీర్చిన నిరుపేద చిన్నారులు వర్షిని , హాసిని, సంజయ్, అజయ్, సారిక, క్రితిక్, జస్వంత్ లకు శనివారం విశ్వశాంతి విద్యాలయంలో సత్కారం లభించింది.స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో చదువుకుంటున్న స్థానిక గాంధీనగర్ కు చెందిన నిరుపేద(3 నుంచి 7వ తరగతి) చిన్నారులు గత మే నెలలో సమీప అడవిలో పుల్లలు సేకరించి రోడ్డు వెంట చిన్న పందిరి ఏర్పాటు చేసి, దానిపై గుడ్డలు కప్పి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి రెండు వారాలపాటు మజ్జిగ, నిమ్మరసం, రాగి జావ అందజేసి అటుగా వెళ్లే వారి వేసవి వేసవి దాహార్తిని తీర్చారు. మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఈ సేవ ఎక్కువగా ఉపయోగపడింది.ఈ కార్యక్రమం కొనసాగటానికి పాఠశాల యాజమాన్యంతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయురాలు మణి వీరికి సహకరించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు సహకరించిన మణి టీచర్ను శనివారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ,విద్యార్థులు కలిసి సత్కరించారు.గతంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పాఠశాలలో జరిగిన సేవా కార్యక్రమాలకు స్పందనగా తమకు ఈ ఆలోచన వచ్చిందని ఆ విద్యార్థులు పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారానే దేశ అభివృద్ధి







**ధర్మసాగర్/జూన్28(జర్నలిస్ట్ వార్త):**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బైరపాక కుమార్ అన్నారు. ధర్మసాగర్ మండలంలోని తాటికాయల సాయి పేట గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల అయిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని అన్నారు ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ద్వారానే పేదలు బాగుపడతారని అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి సాయం సందీప్ బీజేపీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి, గురజాల వీరన్న బైరపాక సురేష్, సర్వేశ్ , వెంకటేష్, కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించాలి

## మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి

**తల్లాడ/జూన్28(జర్నలిస్ట్ వార్త):**
ప్రధాన ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించాలనిమహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. శనివారంతల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రధాన ఆరోగ్య కేంద్రాన్ని భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా)తల్లాడ మండల కమిటీ పరిశీలించింది ఈ సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు సిబ్బంది తీసుకునే జాగ్రత్తలు సంతృప్తి కరంగా ఉన్నాయని అన్నారు మండలంలో 42 గ్రామాలు 60 వేల మంది జనాభాతో భౌగోళికంగా ఉందని కానీ జనాభాకు తగిన విధంగా ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకలకు పెంచి 24 గంటలు సేవలు కొనసాగించేలా సిబ్బందిని పెంచి అన్ని రకాల టెస్టులు ఎక్సరే మిషను సౌకర్యాలను కల్పించాలని



ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో ఆపోహాలు తొలగించి నమ్మకాన్ని పెంచి ప్రైవేట్ దోపిడీని అరికట్టి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని ఉపయోగించుకోవాలని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు వినియోగించుకోవటం ద్వారా



ప్రజల్లో నమ్మకాలు బలపడి వైద్య సేవలు వినియోగించుకునే అవకాశం ఉంటుందని తద్వారా ప్రైవేటు దోపిడీని అరికట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు శీలం పకీరమ్మ తమ్మిశెట్టి నాగమణి పేరసాని లత తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ధర్మసాగర్/జూన్28(జర్నలిస్ట్ వార్త):** హైదారాబాద్ లోజనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి నీ నివాసం లో శనివారం కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వారు త్వరగా కోలుకోవాలని, ఆ కలియుగ దైవం తిరుపతి వేంకటేశ్వర స్వామి గారి కళ్యాణం లో అభిషేకం చేసిన లడ్డు అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు, దేవేందర్ ,సొంపల్లి కరుణాకర్ , అంబటి విష్ణ వర్ధన్,బొల్ల భరత్, వలిగే నాగరాజు తదితరులు ఉన్నారు.

# పీవీ సేవలు దేశానికే ఆదర్శం

## కేయూ రిజిస్ట్రార్

## ప్రో వల్లూరి రామచంద్రం

**కేయు/జూన్28(జర్నలిస్ట్ వార్త):**పీవీ సేవలు దేశానికే ఆదర్శం మనికేయూ రిజిస్ట్రార్ ప్రో వల్లూరి రామచంద్రం అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హల్ లో పివి నాలెజ్డ్ సెంటర్ డైరెక్టర్ గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన పివి జయంతి కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి నివాళులర్పించి,ఆయన సేవలను కొనియాడారు, పివి అందించిన ఆర్థిక సంస్కరణలే ఈ రోజు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని,ఆయన జీవితం ఆదర్శనీయమని అన్నారుదక్షిణాది రాష్టాల నుండి మొట్టమొదటి సారిగా ఈ దేశానికి ప్రధానిగా పనిచేసిన వ్యక్తి మరియు ఈ దేశ ఆర్థిక స్థితి గతిని తన ఎల్ పి జి సవరణల ద్వారా దేశం లో సంచలనమైన మార్పు తీసుకువచ్చారు.అనేక బాషలలో ప్రావిణ్యం పొంది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు నేటి యువత పీవీ







ని స్ఫూర్తిగా తీసుకోని సమాజం లో రుగ్మతలను ప్రశ్నించాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డా, సంకినేని వెంకటయ్య, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ బైరి నిరంజన్,





డా, సత్యనారాయ, డా,నాగరాజ్, తెలుగు విభాగ అధిపతి మామిడి లింగయ్య, డా, ఆకుతోట శ్రీనివాస్. డా, బ్రహ్మయ్య, డా, శ్రీధర్, డా, మంద వీరాస్వామి, కళ్లేపల్లి ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళ అని చూడకుండా..

# వివస్త్రను చేసి.. గుండు గీసి..

**ధర్మసాగర్/జూన్28(జర్నలిస్ట్ వార్త):**



హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయలలో అమానవీయ ఘటన జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓమహిళపై విచక్షణారహితంగా దాడిచేశారు కొందరు. ఇనుప గ్రిల్స్‌కు కట్టేసి వివస్త్రను చేసి అవమానించడంతో పాటు ఆమె జననాంగాలపై జీడి పోసి చిత్రవధ చేశారు. అనంతరం చిక్కుడు రాజుకు, బాధితురాలికి గుండు గీయించారు. రాజు భార్య గంగా, ఆమె తరపు బంధువులు ఈ దాడికి పాల్పడ్డారు. పలుమార్లు పంచాయితీలు పెట్టి హెచ్చరించినా ఇరువురి తీరూ మారకపోవడంతో ఇలా చేశామని అంటున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి





**కల్లూరు,జూన్28(జర్నలిస్ట్ వార్త)**
రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు మండల విశాల సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి సందర్శించిరైతులకు అందించే వరి విత్తనాలు, ఎరువుల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలానికి అవసరమైన వ్యవసాయ విశాల సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అందించే వరి విత్తనాలు,ఎరువులు,యూరియా కొరత లేకుండా చూడాలని సకాలంలో రైతులకు అందించే విధంగా చూడాలని విశాల సహకార పరపతి సంఘం డి.యం ను కోరారు.వ్యవసాయంలో పంటలకు వేసే ఎరువులలో యూరియా ఒకటి, ఈ యూరియా లో నత్రజని ఉంటుంది, ఇది మొక్కల పెరుగుదలకు అవసరం. రాష్ట్రంలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

### యూరియా

యూరియా అనేది ఒక రసాయన సంయోగ పదార్థం, ఇది నత్రజని ఎరువుగా ఉపయోగించబడుతుంది. ఇది మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది.యూరియా నిల్వలు అంటే ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిల్వ ఉంచిన యూరియా ఎరువు మొత్తం. రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రంలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

యూరియా నిల్వలు తగినన్ని ఉన్నాయని, రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు.